# పేదల ఆరోగ్యానికి రక్ష

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పేదల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తున్నాయని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. స్పెషలిస్టు వైద్యులు హాజరై రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


టెక్కలి : బొప్పాయిపురంలో మందులు అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు


నందిగాం: కొత్తగ్రహారంలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్


కోటబొమ్మాళి: రేగులపాడులో వైద్య శిబిరంలో పాల్గొన్న జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు


మందస: జిల్లుండలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న బుడంబో వైద్యాధికారి డాక్టర్ రవికుమార్‌దొర


వజ్రపుకొత్తూరు: పెద్దబొడ్డపాడులో పోషకాహార ప్రదర్శన పరిశీలిస్తున్న అధికారులు, నేతలు


సోంపేట: బెంకిలిలో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్


కంచిలి: మండపల్లిలో వైద్య శిబిరంలో పాల్గొన్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి


కవిటి: నెలవంకలో పోషణకిట్లు అందిస్తున్న మండల కన్వీనర్ కడియాల ప్రకాష్

# సామాజిక సాధికార యాత్ర ప్రజా విజయం


మాట్లాడుతున్న సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు

ఇచ్ఛాపురం: పట్టణంలో నిర్వహించిన సామాజిక సాధికార యాత్ర విజయవంతం కావడం ప్రజావిజయంగా భావిస్తున్నామని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం సామాజిక సాధికార యాత్ర విజయోత్సవ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావులు మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే బస్సుయాత్రలో అశేష ప్రజానీకం స్వచ్ఛందంగా పాల్గొనేలా చేశాయన్నారు. బస్సుయాత్ర పార్టీ నాయకుల్లో ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో పనిచేసి ఇచ్ఛాపురం నియోజకవర్గంలో గెలుపొంది వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తామన్నారు. ఈ సందర్భంగా బస్సు యాత్ర విజయవంతంలో భాగస్వామ్యమైన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, కార్పొరేషన్ చైర్మన్లు సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, దుక్క లోకేశ్వరరావు, ఎంపీపీలు నిమ్మనదాస్, పైల దేవదాస్, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర, మున్సిపల్ వైస్‌చైర్మన్ లాభాల స్వర్ణమణి, కడియాల ప్రకాష్, కారింగి మోహన్‌రావు, వైద్యులు ఉలాల కోదండరాము, పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ కన్వీనర్లు సాలిన ఢిల్లీ, ఆసి పురుషోత్తం రెడ్డి, సర్పంచ్‌లు, వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితా వెల్లడి


జాబితాను ప్రకటిస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమార్

టెక్కలి: టెక్కలి నియోజకవర్గంలో ఇటీవల చేపట్టిన ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సబ్ కలెక్టర్ నూరుల్ కమార్ అన్నారు. టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ముసాయిదా ఓటర్ల జాబితా వెల్లడించారు. టెక్కలి, కోటబొమ్మాళి, నందిగాం, సంతబొమ్మాళి మండలాల్లో గతంలో 316 పోలింగ్ స్టేషన్లు ఉండేవని, వాటిలో నందిగాం మండలం పోలవరం పోలింగ్ స్టేషన్‌ను తొలగించామని చెప్పారు. ప్రస్తుతం 315 పోలింగ్ స్టేషన్ పరిధిలో 2,31,953 మంది ఓటర్లను నమోదు చేసినట్లు తెలిపారు. ఇందులో పురుషులు 1,16,026, స్త్రీలు 1,15,915 మంది, ఇతరులు 12 మంది ఉన్నారని వివరించారు. జాబితాలు బీఎల్‌ఓలు, మండల కార్యాలయాల్లో అందుబాటులో ఉంచామన్నారు. గ్రామసభలు నిర్వహించి డిసెంబర్ 9 వరకు అభ్యంతరాలు స్వీకరించాలన్నారు. ఈ నెల 28 నుంచి రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటర్ల నమోదు ప్రక్రియ చేపడతామన్నారు. నవంబర్ 18, 19 తేదీల్లో పోలింగ్ స్టేషన్లతో పాటు కళాశాలల్లో ఓటర్ల నమోదు చేస్తామన్నారు. 2024 జనవరి 5న తుది జాబితా ప్రకటిస్తామని స్పష్టం చేశారు.

## ‘గడపగడప’లో అభివృద్ధి


భూమిపూజ చేస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి

కంచిలి: గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లో అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన నిధులు విడుదల చేస్తోందని చెప్పారు. పోలేరు పంచాయతీ కొండపోలేరులో రూ.5లక్షల గడపగడపకూ మన ప్రభుత్వం నిధులు, రూ.2లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులు కలిపి రూ.7లక్షలతో సిమెంట్ రోడ్డు పనులు, ఇదే పంచాయతీలోని గంగాధరపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం నిధులు రూ.5 లక్షలతో ను సిమెంటు రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమాల్లో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దుర్గాసి ధర్మారావు, స్థానిక నేతలు బల్ల తిరుపతిరావు, గుమ్మిడి గోపాల్, బుడ్డెపు మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రాదేశికంలోనూ అభివృద్ధి పనులు


అధికారులతో మాట్లాడుతున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

టెక్కలి: మండలంలో ప్రతి ఎంపీటీసీ ప్రాదేశికం పరిధిలోని గ్రామాల్లో అభివృద్ధికి నిధులు సమకూర్చామని.. పారదర్శకంగా పనులు చేశామని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ నిధుల కేటాయింపులో అపోహలకు గురి కావద్దన్నారు. ఇంకా ఎక్కడైనా అభివృద్ధికి నిధులు అవసరమైతే ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని, ఆ విషయం కచ్చితంగా ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఎత్తిపోతల పథకాలు రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ విషయంలో ఇబ్బందుల కు గురిచేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. అనంతరం వివిధ శాఖలతో సమీక్ష నిర్వహించి సభ్యుల సందేహాలను నివృత్తి చేశారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి టెక్కలి మండలం అంచనా బడ్జెట్‌ను అధికారులు ప్రవేశపెట్టారు. సాధారణ నిధుల రాబడులు రూ.4.83 కోట్లు, సాధారణ నిధుల వ్యయం రూ.3.91 కోట్లు, కార్యాలయ నిర్వాహణకు రూ.72.54 లక్షలు, అగంతక వ్యయానికి రూ.19.34 లక్షలు, ఇతర రాబడులు రూ.62.48 కోట్లు, స్త్రీ శిశు సంక్షేమానికి రూ.72.54 లక్షలుగా అంచనా, వ్యయం బడ్జెట్‌ను ప్రవేశ పెట్టగా సభ్యులు ఆమోదించారు. కాగా, సర్వ సభ్య సమావేశానికి కొన్ని శాఖల అధికారులు హాజరు కాకపోవడంపై సమన్వయకర్త జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయనున్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఎస్.శంకర్, ఎంపీడీఓ సీహెచ్.లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

## పలాసలో కొత్తగా 6 పోలింగ్ కేంద్రాలు


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో భరత్‌నాయక్

పలాస: పలాస నియోజకవర్గానికి కొత్తగా మరో ఆరు పోలింగు కేంద్రాలు మంజూరయ్యాయని ఆర్డీవో భరత్‌నాయక్ చెప్పారు. మందస మండలం తంగరపుట్టి, పలాస మండలం మామిడిపల్లి, మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరాచౌక్ ఎం.పి.యు.పి. పాఠశాలలో రెండు, కాశీబుగ్గ సాయికాలనీలో రెండు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ మేరకు శుక్రవారం పలాస ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఓటర్ల జాబితా ముసాయిదా విడుదల చేశారు. అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. డిసెంబరు 9 వరకు గడువు ఉందన్నారు. పలాస నియోజకవర్గంలో 2,12,252 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో మహిళా ఓటర్లు 1,08,055, పురుష ఓటర్లు 1,04,162, ఇతరులు 35 ఉన్నట్లు వివరించారు. సమావేశంలో తహసీల్దార్లు మధుసూదనరావు, బి. పాపారావు, అప్పలస్వామి, ఎలక్షన్ డి.టి రాంబా బు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలి


పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతో పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. శుక్రవారం నీలంపేట సచివాలయం పరిధిలోని నీలంపేట, సోమనాథపురం, జగన్నాథపురం గ్రామాల్లో గడపగడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో దువ్వాడ హైందవి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, సర్పంచ్ పట్నాన శివ, మెట్టు వాసు, దాసరి శిమ్మయ్య, మెట్ట ఈశ్వరమ్మ, రెడ్డి లక్ష్మణ, బొడ్డు వెంకటరమణ, సుంకరి జనార్దనరావు, గూట్ల లక్ష్మణరావు, గురువెల్లి కేశవరావు, సనపల కృష్ణమూర్తి, ఎంపీటీసీలు బొడ్డు చెంచులు, బొడ్డు అప్పన్న, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, సోషల్‌మీడియా కన్వీనర్ సింగూరు నారాయణరావు, జేసీఎస్ కన్వీనర్లు బమ్మిడి శ్రీనివాస్, రాంపాత్రుని శివారెడ్డి, అక్కురాడ సురేష్ పాల్గొన్నారు.

## నేడు దేవాలయాల మూసివేత

టెక్కలి: చంద్రగ్రహణం సందర్భంగా టెక్కలి మండలం ఎండల మల్లికార్జునస్వామి ఆలయం, స్థానిక లక్ష్మీ నృసింహాస్వామి ఆలయాలను శనివారం సాయంత్రం 5 గంటలకు మూసివేస్తున్నట్లు దేవస్థానం ఇన్‌చార్జి కార్యనిర్వహణాధికారి జి.ప్రసాద్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9:30 గంటలకు సంప్రోక్షణ అనంతరం ఆలయాలను తెరుస్తామని పేర్కొన్నారు.

## కౌలు రైతు ఆత్మహత్య


మృతి చెందిన రాకోటి రామయ్య

నందిగాం: మండలంలోని జడ్యాడకు చెందిన రాకోటి రామయ్య(59) అనే కౌలు రైతు శుక్రవారం గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. నందిగాం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామయ్య వ్యవసాయ కూలీగా ఉంటూ కొంత భూమి కౌలుకు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అప్పు తీర్చలేనేమోనని మనస్తాపం చెంది శుక్రవారం పొలంలో గడ్డి మందు తాగి ఇంటికి వచ్చారు. ఇంట్లో నిద్రిస్తున్న రామయ్య నుంచి గడ్డి మందు వాసన రావడం గమనించిన భార్య శకుంతల చుట్టు పక్కల వారి సాయంతో 108 వాహనంలో టెక్కలి జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రామయ్య మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుని భార్య శకుంతల ఇచ్చిన ఫిర్యాదు మేరకు నందిగాం ఎస్ఐ మహమ్మద్ అమీర్‌ఆలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

టెక్కలి: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎంయూ నాయకులు టెక్కలి డిపో ఎదుట శుక్రవారం నుంచి రిలే దీక్షలు ప్రారంభించారు.

## ఎంపీపీ తల్లిని పరామర్శించిన నేతలు

ఇచ్ఛాపురం రూరల్: స్థానిక ఎంపీపీ బోర పుష్ప తల్లి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు సతీమణి కారంగి భవానీని శుక్రవారం ఎమ్మెల్సీ నర్తు రామారావు పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో భవానీ తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ ఎ.శాసనాంలో విశ్రాంతి తీసుకుంటుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీతో పాటు సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరావురెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రలు పరామర్శించారు.

# అర్హులకు పథకాలను చేరువ చేయాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

కవిటి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్ని అర్హులకు చేరువ చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. శుక్రవారం ఎంపీపీ కడియాల పద్మ అధ్యక్షతన కవిటి మండల పరిషత్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామవలంటీర్లు సక్రమంగా ప్రజలకు సేవలందించేలా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం వివిధ శాఖల ప్రగతి నివేదికల్ని అధికారులు వివరించారు. సమావేశంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్.వి.నాయుడు సేవలు చిరస్మరణీయం


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: పట్టణంలో పేదల వైద్యునిగా వైద్య సేవలు అందజేస్తూ మరోవైపు సామాజిక సేవలతో సామాజిక వైద్యుడిగా ఎన్.వి.నాయుడు గుర్తింపు పొందారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ప్రజా చైతన్య కళా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో డాక్టర్ ఎన్.వి.నాయుడు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా దువ్వాడ మాట్లాడుతూ ఎంతో మంది నిరుపేదలకు వైద్య సేవలు అందజేయడమే కాకుండా క్రికెట్ క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహించిన గొప్ప వ్యక్తి నాయుడు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, సర్పంచ్ గొండేల సుజాత, మేధావుల ఫోరం అధ్యక్షుడు జి.వి.రెడ్డి మాష్టారు, ప్రజా చైతన్య కళా సమితి ప్రతినిధులు డి.ఎ.స్టాలిన్, చిలుకు కృష్ణారావు, అయ్యబాబు, బి.కృష్ణారావు, యు.గణపతిరావు, రమణమూర్తి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, ఎస్.హరిబాబు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### పోలీస్‌స్టేషన్‌లో రక్తదాన శిబిరం


రక్తదాతలకు డోనర్ సర్టిఫికెట్ అందజేస్తున్న ఎస్ఐ

టెక్కలి రూరల్: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా టెక్కలి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. డీఎస్పీ డి.బాలచంద్రారెడ్డి, సీఐ సూర్యచంద్రమౌళి ఆదేశాల మేరకు ఎస్ఐ ఎల్.రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో పలువురు యువకులు స్వచ్ఛందంగా పాల్గొని 30 యూనిట్ల రక్తం దానం చేశారు. రక్తదాతలకు గుర్తింపు కార్డులు అందజేశారు. కార్యక్రమంలో నౌపడ, నందిగాం ఎస్ఐలు కిషోర్ వర్మ, మహ్మద్ అమీర్ ఆలీ, పలువురు ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. శనివారం టెక్కలి పోలీస్ స్టేషన్ పరిధిలో డివిజన్‌స్థాయి రక్తదాన శిబిరం నిర్వహిస్తామని ఎస్ఐ తెలిపారు.

### కొత్త ఆర్డీఓను కలిసిన వీఆర్‌ఓలు


భరత్‌నాయక్‌ను సత్కరిస్తున్న కార్యవర్గ సభ్యులు

కాశీబుగ్గ: పలాస రెవెన్యూ డివిజనల్ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన భరత్ నాయక్‌ను పలాస మండల వీఆర్‌ఓల అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక స్థితిగతులపై చర్చించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కంచరాన ఖగేశ్వరరావు, ప్రసాదరావు, కె.సురేష్‌కుమార్, కె.దీనబంధు, వి.అప్పారావు, నౌషద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న నాయకులు, అధికారులు

పలాస: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే ఉద్దానం ప్రాంతం అభివృద్ధి చెందుతోందని జెడ్పీటీసీ సభ్యుడు మచ్చ రత్నాలు ధనరాజు చెప్పారు. కొబ్బరిచెట్లూరులో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో చేపట్టనున్న సిమెంటు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సాన్ర పద్మ, స్థానిక నాయకుడు సాన్ర తిరుపతిరావు, ఎంపీటీసీ కోరాడ నిరోషా, పాతిన జానకిరావు, తామాడ క్రాంతి, తామాడ మనోజ్, దుమ్ము ధర్మారావు, సాన్ర ధర్మారావు, బొడ్డు నవీన్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

### అమరవీరుల త్యాగం మరువలేనిది


మాట్లాడుతున్న డీఎస్పీ నాగేశ్వరరెడ్డి

ఇచ్ఛాపురం: విధినిర్వహణలో అమరులైన పోలీసుల రుణం తీర్చుకోలేమని డీఎస్పీ నాగేశ్వరరెడ్డి అన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఇచ్ఛాపురం పట్టణంలోని జ్ఞానభారతి పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ ఈశ్వర్‌చంద్రప్రసాద్, ఎస్ఐ గోవిందరావు, కార్యదర్శి జో హార్‌ఖాన్, ప్రిన్సిపల్ ఐబిపండా, మేనేజర్ ప్ర మోద్‌కుమార్, ఏఓ ప్రేమ్, పీఈటీ కైలాస్ పండా పాల్గొన్నారు.

### సింహద్వారం నిర్మాణానికి శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న దాతలు

కవిటి: ఉద్దాన ప్రజల ఆరాధ్యదైవం కవిటి చింతామణి అమ్మవారి ఆలయం ఉత్తరాభిముఖంలో సింహద్వారం నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేసి భూమిపూజ చేశారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న ప్రవాసాంధ్రుడు, ప్రగడపుట్టుగకు చెందిన బల్లెడ రవీంద్ర నిధులు వితరణ చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు పనులు ప్రారంభించారు.

### పంట పొలాల పరిశీలన



సంతబొమ్మాళి: నౌపడ, మర్రిపాడు, భావనపాడు ప్రాంతాల్లో వర్షాలు లేక ఎండిపోయిన పంట పొలాలను జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి శుక్రవారం పరిశీలించారు. సుమారు 1030 ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని రైతులు చెప్పగా విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని జెడ్పీటీసీ తెలిపారు. ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అప్పారావు, నక్క భీమారావు, పి.రవికుమార్‌రెడ్డి, బి.మోహనరెడ్డి, ఎం.భాస్కరరెడ్డి, ఎం.నాగభూషణరావు, బి.సుధాకర్, అప్పారావు ఉన్నారు.

## సంక్షిప్తంగా...

**నెహ్రూ పార్కును అందుబాటులోకి తెస్తాం**
కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో ఉన్న నెహ్రూ పార్కును అభివృద్ధి చేసి పాదచారులు, ఆహ్లాదం కోరుకునేవారికి అందుబాటులోకి తీసుకువస్తామని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. శుక్రవారం కమిషనర్ నాగేంద్రకుమార్‌తో కలిసి పార్కులో పర్యటించారు.

**2న సీపీఎం బస్సుయాత్ర**
సోంపేట: మందసలో నవంబరు 2న సీపీఎం ఆధ్వర్యంలో ప్రజారక్షణ భేరి బస్సుయాత్ర ప్రారంభించనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు తెలిపారు. సోంపేటలో పార్టీ మండల కన్వీనర్ ఎస్.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో అన్ని వ్యవస్థ లు అస్తవ్యస్తంగా మారాయని దుయ్యబట్టారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కె.మోహనరావు, పాతిన కృష్ణమూర్తి, దున్న రామయ్య పాల్గొన్నారు.

**10 నుంచి సైన్స్ చెకుముకి సంబరాలు**
టెక్కలి రూరల్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 10 నుంచి సైన్స్ చెకుముకి సంబరాలు ప్రారంభం కానున్నాయని, అన్ని ఉన్నత పాఠశాలల్లో 8, 9,10వ తరగతి విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంఈఓలు దల్లి తులసిరావు, డి.చిన్నారావు కోరారు. ఈ మేరకు శుక్రవారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జె.వి.వి. జిల్లా అధ్యక్షుడు కుప్పిలి కామేశ్వరరావు, నాయకులు పి.ధర్మారావు, తమ్మినే ని వైకుంఠరావు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.దాలయ్య, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

**పంటల నమోదుతో అధిక ప్రయోజనాలు**
సోంపేట: రైతులు విధిగా పంటల నమోదు చేయించుకోవాలని వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి అన్నారు. శుక్రవారం రుషికుద్ద గ్రామంలో రైతులతో మాట్లాడుతూ ఈ–క్రాప్ ముసాయిదా జాబితా రైతుభరోసా కేంద్రంలో అందుబాటులో ఉంచామని, పరిశీలించి అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కర్రి కామేశ్వరరావు, వ్యవసాయ సహాయకులు రెల్ల హరీష్, వీఆర్‌ఓ రెల్ల ఢిల్లీరావు పాల్గొన్నారు.

**ఆర్‌బీకేల్లో ఈ–క్రాప్ ముసాయిదా జాబితాలు**
నందిగాం: ఖరీఫ్ సీజన్‌కు నమోదు చేసిన ఈ–క్రాప్‌లో ఎటువంటి తప్పులున్నా సరి చేసుకొనే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిదని వ్యవసాయశాఖ ఏడీ తిరుమలరావు తెలిపారు. శుక్రవారం దిమిలాడ రైతు భరోసా కేంద్రంలో ఈ–క్రాప్ నమోదు చేసిన జాబితాను ప్రదర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి శ్రీకాంత్‌వర్మ, దిమిలాడ పీఏసీఎస్ అధ్యక్షుడు బాలక మధుసూదనరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

**వయో పరిమితి పెంచాలని వినతి**
కాశీబుగ్గ: నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని జనరల్ అభ్యర్థుల వయోపరిమితి 47 ఏళ్లకు పెంచాలని పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన సోషల్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్ చెన్నూరు మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో అభ్యర్థులు కోరారు. ఈ మేరకు కోరుతూ వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర కో–ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డికి వినతిపత్రం అందించారు.

**పోలీసు ఆయుధాలపై అవగాహన**
కాశీబుగ్గ: అమరవీరుల సంస్మరణ వారోత్సవంలో భాగంగా పలాస జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎస్కే షరీఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఓపెన్ హౌస్ నిర్వహించారు. పోలీసు ఆయుధాల పనితీరు, విధి విధానాలు వివరించారు. కార్యక్రమంలో హెచ్‌సీ కోదండరావు, రమేష్, సిబ్బంది దేవేంద్రమూర్తి, సంతోష్‌కుమార్, శ్రీనివాసరావు, మురళి, తేజ, చైల్డ్‌లైన్ సిబ్బంది పాల్గొన్నారు.